

# నవభూమి హైదరాబాద్
17 అక్టోబర్,2024 గురువారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in


## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు
# రెవిన్యూ అధికారులు

- చర్యలు తీసుకోని హెచ్ఎండిఏ అధికారులు
- ఆక్రమణలకు సహకరిస్తున్న బాచ్ పల్లి ఎమ్మార్వో పూల్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలి
- అక్రమనిర్మాణదారునిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి












**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:(నవభూమి ప్రతినిధి)**
నిజాంపేట్ సర్వే నెంబర్ 233/13 ప్రభుత్వ భూమి 400 గజాల ఆక్రమించుకున్నా అక్రమఅనుమతులు పొందడమే కాకుండా, అక్రమ నిర్మాణం గత జూన్ నుండి జరుగుతున్న పలుమార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరించడమే కాకుండా, నిర్మాణం పూర్తయ్య దశలో ప్రభుత్వ భూమిలో నిర్మాణమని కలెక్టర్ కి నివేదిక సమర్పించి చేతులు దులుపుకున్న ఎమ్మార్వో వైఖరి పై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమి లో బిల్డింగ్ కూల్చివేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. నిజాంపేట్ గ్రామం, బాచుపల్లి మండలం నందు సర్వే నెంబరు 233/13 నందు 400 గజాలు చొప్పున రెండు దిక్కుల గతంలో అనగా అక్టోబర్ 2021లో కబ్జా చేసుకుని నిర్మాణానికి ప్రయత్నించగా భారతీయ జనతా పార్టీ ఫిర్యాదు చేయడం, రెవెన్యూ అధికారులు కూల్చివేయడం, అదేవిధంగా మళ్ళీ ఫిబ్రవరి 2022 లో మరొకసారి కబ్జా చేసుకొని నిర్మాణం ప్రయత్నించగా, కాలనీ ప్రజలు సహకారంతో అడ్డుకోవడం జరిగింది, ఈ విధంగా పలుదపాలు ఈ ప్రభుత్వ భూమి తప్పుడు డాక్యుమెంట్లతో కొనుక్కొని, ప్రైవేటు సర్వే నెంబరు 283/ చూపిస్తూ అనుమతులు పొందడం, రెవెన్యూ రికార్డు ప్రకారం 233/13 ప్రభుత్వ భూమిలో 400 గజాలకి (003465/దీూ/ఎవీణూ/0408/వీజుణ/2021) +%ం4 2 పొంది, ఈ ప్రభుత్వ భూమిలో అసెంబ్లీ / పార్లమెంట్ ఎన్నికల సమయం నుంచి నిర్మాణం జరుగుతున్న పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకొని బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో వేయి గజాలు కబ్జా చేసుకుని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించుకోవడం కాకుండా హెచ్ ఎం డిఏ తప్పుడు అనుమతులు పొందడం, తప్పుడు అనుమతులతో నిర్మాణం చేస్తున్న కూడా మున్సిపల్, రెవెన్యూ హెచ్ ఎం డిఏఅధికారులు పట్టించుకోకపోవడం చూస్తేనే అధికారులు ప్రత్యక్ష - పరోక్షంగా సహకరిస్తున్నారని అర్థమవుతుంది, అంతేకాకుం డా ఎమ్మార్వో ఆగస్టు 12-2024 సర్వే చేసి ప్రభుత్వ భూమిలో భవనం వస్తుంది, నిర్మాణం చేయొద్దని అనుమతులు రద్దు చేయాలని కలెక్టర్కు లెటర్ రాశారు కానీ, నిర్మాణ పనులను నిర్మాణదారుడు రోజు చేస్తూ పూర్తి దశకు వస్తున్నా బాచుపల్లి రెవెన్యూ అధికారులు ఆపకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం బహుబద్దారంగా ఉంది. పైగా హెచ్ఎండి ఆగస్టు నెలలో అనుమతులు రద్దు చేయాలని ఫిర్యాదు చేసిన వారు కూడా అనుమతులు రద్దు చేయకుండా సహకరించడం చూస్తూనే ప్రభుత్వ భూముల పరిరక్షణ రెవెన్యూ హెచ్ఎండిఏ అధికారులకు చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది. తక్షణమే ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి నిర్మాణదారుడుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమీ ఆక్రమణ, అక్రమ నిర్మాణానికి సహకరించిన బాచుపల్లిపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్బరీ ఆంజనేయులు, అరుణ్ రావు, ప్రసాద్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు. 233/13 నిజాంపేట్ ప్రభుత్వ భూమిలో సర్వేనెంబర్ 283/P చూపిస్తూ తప్పుడు అనుమతులు ఇచ్చిన HMDA(2021) గతంలో పలుమార్లు నిర్మాణాన్ని ప్రయత్నించి రెవెన్యూ అధికారులు కూల్చివేతల వల్ల సాధ్యం కానిది బాచుపల్లి ప్రస్తుత ఎమ్మార్వో సాకారంతో 19-06-2024 ప్రారంభమై ఇప్పుడు పూర్తి అయ్యే దశకు వచ్చింది, పలుమార్లు ఫిర్యాదు మేరకు ఎమ్మార్వో ప్రభుత్వ భూములు నిర్మాణం అని కలెక్టర్కు రిపోర్ట్ ఇచ్చి బిల్డింగ్ పూర్తి కావడానికి సహకరించడం పై ఈరోజు బాచుపల్లి ఎమ్మార్వోకి 10.30 ఫిర్యాదు చేస్తున్నాం. అందుబాటు లో ఉన్నవారు రాగలరు. మల్లంపేట్ లో అనుమతులు లేని ఐదంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ జూలై 2024 కూల్చివేసిన వేసిన రాష్ట్ర ప్రభుత్వం అధికార (కాంగ్రెస్) పార్టీ అధినాయకుడు తనయుడు రికమండేషన్తో మళ్లీ నిర్మాణ పనులపై బిల్లింగ్ మొత్తం కూల్చివేయడానికి కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదుచేయడం జరిగింది.

# హాల్ టికెట్ ఒకటే

- 21 నుంచి 27 వరకు జరిగే పరీక్షలకు అదే హాల్‌టికెట్టు వినియోగించుకోవచ్చు
- హాల్ టికెట్టును వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో)**
:తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అభ్యర్థులు మొదటి పరీక్షకు ఉపయోగించిన అదే హాల్ టిక్కెట్‌ను మిగిలిన ఆరు పరీక్షలకు (అంటే 21-10-2024 నుండి 27-10-2024 వరకు) ఉపయోగించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు (కన్వెన్షనల్ / డిస్క్రిప్టివ్ టైప్), హైదరాబాద్, రంగారెడ్డి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాల్లో గుర్తించబడిన 46 పరీక్షా కేంద్రాలలో 21/10/2024 నుండి 27/10/2024 వరకు మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయి, హాల్ టిక్కెట్లు 14.10.2024 నుండి అందుబాటులో ఉంచబడ్డాయని కలెక్టరు తెలిపారు. అభ్యర్థులను మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రం గేట్లు మధ్యాహ్నం 1:30 గంటలకు మూసివేయబడతాయి. మధ్యాహ్నం 1.30 తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించ బడరని కలెక్టరు స్పష్టం చేసారు. అభ్యర్థులు నలుపు / నీలం బాల్ పాయింట్ పెన్నులు పెన్సిల్ ఎరేజర్ హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలని, అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థి ఫోటోగ్రాఫ్ సంతకం ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్నట్లయితే మాత్రమే అట్టి హాల్ టికెట్ చెల్లుబాటు అవుతుందని, దీన్ని నిర్ధారించుకో వడానికి, లేజర్ ప్రింటర్‌తో ఎ4 సైజు కాగితంపై ముద్రిం చిన హాల్ టిక్కెట్‌ను తీసుకురండి, ఉత్తమంగా తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌తో పాటు కలర్ ప్రింటర్‌ను పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ప్రింటెడ్ హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అతికించాలి. లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని కలెక్టర్ వివరించారు. డౌన్‌లోడ్ చేసిన హాల్ టిక్కెట్‌లో అస్పష్టమైన ఛాయాచిత్రం ఉంటే, అభ్యర్థి మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సక్రమంగా చివరిగా అధ్యయనం చేసిన సంస్థ యొక్క గెజిటెడ్ అధికారి / ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన ఒక అండర్‌టేకింగ్‌తో పాటు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌ను తీసుకురావాలి, పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు అప్పగించండి, లేనిచో అభ్యర్థి పరీక్ష హాల్‌లోకి అనుమతించబడరని కలెక్టర్ పేర్కొన్నారు.

అభ్యర్థి తమ గ్రూప్ - సర్వీసెస్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఎంచుకున్న భాషలో అన్ని మెయిన్స్ పరీక్షలను (జనరల్ ఇంగ్లీష్ మినహా) రాయాలి. పరీక్షను ఎంచుకున్న భాషలో కాకుండా ఇతర భాషలో వ్రాసినట్లయితే, అటువంటి సమాధానాల బుక్‌లెట్‌లు చెల్లుబాటు కావని అన్నారు.

అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని, పీక్ అవర్స్‌లో పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి పట్టే సమయాన్ని అంచనా వేయాలని, పరీక్షా కేంద్రం ఖచ్చితమైన ప్రదేశాన్ని ముందుగానే తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అభ్యర్థులు ఎలాంటి కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, వాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లు, ఆభరణాలు (మంగళ సూత్రం బ్యాంగిల్స్ సంబంధిత వస్తువులు మినహా) తీసుకు రాకూడదని, అభ్యర్థి చప్పల్ మాత్రమే ధరించాలని బూట్లు ధరించకూడదని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలలో అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి ఎలాంటి క్లోక్ రూమ్ / స్టోరేజీ సౌకర్యం లేదని, ఇట్టి విషయాన్ని అభ్యర్థులు గమనించాలని కలెక్టరు కోరారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిబంధనల మేరకు హాల్ టికెట్ లో సూచించిన పి డబ్ల్యు డి అభ్యర్థులకు మాత్రమే ఒక గంట సమయం అదనంగా ఇవ్వబడుతుందని, వీరు సదర మ్ సర్టిఫికేట్ / అపెండిక్స్ - పరీక్ష రోజున సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్ కి అందించాలని, అదే విధంగా అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని కలెక్టర్ సూచించారు.

## జీడిమెట్ల సాబూరి కెమికల్స్‌లో
# ఇద్దరు కార్మికుల మృతి

4

## రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్‌గా మధుసూదన్ రెడ్డి ప్రమాణ స్వీకారం



**హైదరాబాద్‌,అక్టోబర్ 16, నవ భూమి ప్రతినిధి:**రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ గా మధుసూదన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి శు భాకాంక్షలు తెలియజేసిన మహేందర్ రెడ్డి. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చేవెళ్ల, తాండూరు శాసనసభ్యులు కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, రాష్ట్ర గ్రంధాలయాల సంస్థ చైర్మన్ రియాజ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## దుర్గ దేవి అమ్మవారికి శాంతి పూజ

### ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్

### చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**బుధవారం రోజు చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా ముగింపు ఉత్సవాలలో భాగంగా అమ్మ వారి శాంతి పూజ అన్న ప్రసాద కార్యక్రమం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విన్ను ముదిరాజ్, కిరణ్, రవి, ధీరజ్, సాయి కృష్ణ యాదవ్, శ్రీనివాస్, రాము, ప్రీతం, దినేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

## హయత్ నగర్ సంగం బేకరీలో దారుణం




**ఖైరతాబాద్‌, అక్టోబరు 16 (నవభూమి ప్రతినిధి):**హయత్ నగర్ సంగం బేకరీలో దారుణం, చాయిలో వేసి అల్లం నూరేందుకు ఉపయోగించే ఇనుపరాడును కుక్క నోట్లో ఉంచి తిరిగి అదే రాడుతో అల్లం దంచి ఆ అల్లం కస్టమర్లు తాగే చాయిలో వేస్తున్నారని కస్టమర్ల ఆగ్రహం చెందారు.

# కంచి విశ్వవిద్యాలయంలో చేరిన 86 మంది తెలంగాణ విద్యార్థులు

### కంచి స్వామీజీని దర్శించుకున్న ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్





**హైదరాబాద్‌, అక్టోబర్ 16 , నవ భూమి ప్రతినిధి:** కంచి లోని శ్రీ చంద్ర శేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయంలో వివిధ ఉన్నత స్థాయి కోర్సులలో ఈ విద్యా సంవత్సరం తెలంగాణా రాష్ట్రానికి చెందిన 86 మంది చేరారు. వివిధ కోర్సులలో చేరిన ఈ విద్యార్థినీ విద్యార్థులకు కంచి స్వామిజి శంకర విజయేంద్ర స్వరస్వతి ఆశీర్వచనాలు అందచేశారు. . రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ కంచి కామకోటి పీఠానికి వెళ్లి కంచి స్వామీజీ విజయేంద్ర సరస్వతిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత విద్య సంవత్సరం కంచి విశ్వవిద్యాలయంలో చేరిన తెలంగాణా కు చెందిన 34 మహిళా విద్యార్థినులు, 52 మంది విద్యార్థులతో శైలజా రామయ్యర్ సమావేశమయ్యారు. కంచి విశ్వవిద్యాలయంలో భారతీయ సంస్కృతీ, ఇంజనీరింగ్, న్యాయ శాస్త్రం, ఆర్ట్స్, హ్యూమానిటీస్ తదితర విభాగాలలో ఈ విద్యార్థులు చేరారు. వివిధ కోర్సులలో చేరిన తమకు కంచి స్వామీ శంకర విజయేంద్ర స్వరస్వతి ఆశీర్వచనాలు అందచేశారని, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు నిలయమైన ఈ విశ్వ విద్యాలయంలో అత్యంత నిష్ణాతులైన ఉత్తమ అధ్యాపకులు ఉన్నారని విద్యార్థులు ఆమెకు తెలిపారు. అనంతరం, కంచి చిన్న స్వామీ విజయేంద్ర సరస్వతి ని కలసి వారి ఆశీర్వచనం పొందిన ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, తెలంగాణా విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లె క్రీడాకారులను ప్రపంచ ఛాంపియన్లుగా తీర్చిదిద్దడమే సీఎం కప్ 2024 లక్ష్యం









**హైదరాబాద్‌, అక్టోబర్ 16, నవ భూమి ప్రతినిధి:**పల్లెల్లో దాగున్న క్రీడా ప్రతిభను వెలికి తీసి వారి నైపుణ్యానికి మెరుగులు దిద్దే లక్ష్యంతో లిసీఎం కప్ 2024లి ను నిర్వహిస్తున్నామని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి అన్నారు.లిసీఎం కప్ 2024 టార్చ్ రిలేర్యాలీలో భాగంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన క్రీడాజ్యోతి ర్యాలీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పల్లెల్లో ఉన్న క్రీడాకారులను ప్రపంచ ఛాంపియన్లుగా తీర్చిదిద్దే ఆశయంతో లిసీఎం కప్ 2024లి ను నిర్వహిస్తున్నామని మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి నాలుగు అంచెల్లో సీఎం కప్ పోటీలను గ్రామీణ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు అంతేకాకుండా ప్యారా క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్రస్థాయిలో ప్యారా క్రీడా పోటీలను కూడా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. దశాబ్ద కాలం పాటు యువతను డ్రస్సు గంజాయి మద్యం అలవాట్లకు బానిసలుగా చేసిన గత ప్రభుత్వ విధానాలకు పాతరేస్తూ, యువతను క్రీడా మైదానాల వైపు ఆకర్షించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల అనుసరించి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తుందని ఆయన వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలో జరిగిన టార్చ్ రిలే ర్యాలీకి అనూహ్యమైన స్పందన లభించింది. విద్యార్థులు యువ క్రీడాకారులు క్రీడా సంఘాల ప్రతినిధులు క్రీడా అవార్డులు స్పోర్ట్స్ అథారిటీ అకాడమీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతీయ జెండాలు చేతబట్టి క్రీడాజ్యోతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ఎస్పీ రితీష్ రాజ్ అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ జిల్లా పోలీసు అధికారులు ఖమ్మం జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి జె సునీల్ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ టార్చ్ రిలే సమన్వయకర్తలు లైసన్ ఆఫీసర్ మధు, నంద కిషోర్ గోకుల్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నేడుమహబూబాబాద్ వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల్లో టార్చ్ రిలే లుకొనసాగనున్నాయి.

## హైదరాబాద్ నగర విస్తరణకు

# సకల చర్యలు తీసుకుంటాం



**హైదరాబాద్, అక్టోబర్ 16, నవ భూమి ప్రతినిధి:** హైదరాబాద్ నగరాన్ని బాగా విస్తరింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది, విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో వెనుకాడే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బిల్డర్స్ తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశమయ్యారు. బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందన్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , యావత్ మంత్రిమండలి మీతో పంచుకోవాలని కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బిల్డర్లకు తెలిపారు. హైదరాబాద్ నగరం విస్తరణలో బిల్డర్స్ పాత్ర బలంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మనస్ఫూర్తిగా కోరుకుంటుంది అని తెలిపారు. హైదరాబాద్ ను విశ్వ నగరంగా మార్చేందుకు తాజా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం మాత్రమే వీటిని ఖర్చు చేస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, వరల్డ్ క్లాస్ స్టేడియం లు , స్కిల్ యూనివర్సిటీ వంటి గొప్ప ప్రాజెక్టులతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలపబోతున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు బిల్డర్స్ కోరిన విధంగా బ్యాంకర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రధాన ప్రభుత్వ శాఖల ద్వారా బిల్డర్స్ కోరుకున్న విధంగా స్పష్టత ఇప్పిస్తామని బిల్డర్లకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. హైదరాబాద్ నగర రాజ్యాంగ విస్తరించింది. ప్రస్తుతం ఉన్న చెరువులు, కుంటలు కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉన్నత లక్షమే తప్ప ఈ ప్రభుత్వానికి మరో ఉద్దేశం లేదని వివరించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచితేనే నిర్మాణరంగం పెరుగుతుంది, మూసీ నదిని పునర్జీవింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బలంగా భావిస్తుందని తెలిపారు. అనేక దశాబ్దాలుగా ఉన్న చెరువులు, కుంటలు క్రమంగా కనుమరుగవుతున్నాయి, వాటిని కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపైన ఉందని వివరించారు.

బిల్డర్స్ సంపద సృష్టికర్తలు.. మీ సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం.. రాష్ట్ర ప్రభుత్వం మీతో ఉంది.. రాష్ట్రంలో నిర్మాణరంగం ఎదగాలని యావత్ మంత్రి మండలి బలంగా కోరుకుంటుందని తెలిపారు. సమస్యలపై ఒక కమిటీ ఏర్పాటు చేసుకుంటామని బిల్డర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారు, మీ అభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాను అని తెలిపారు. అన్ని అంశాలు ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం చేస్తామని తెలిపారు.

హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించారు: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా హైదరాబాద్ నగరం అభివృద్ధికి పదివేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. బిల్డర్ల సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఆ ఆలోచన మేరకే బిల్డర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బిల్డర్ లకు సంబంధించిన ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తాం.. సరైన రీతిలో స్పందిస్తాం, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని బిల్డర్స్ కు హామీ ఇచ్చారు. హైదరాబాద్ ను గొప్ప నగరంగా తీర్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ యావత్తు ప్రతిరోజు పనిచేస్తుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, తెలంగాణ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి,మాజీ ప్రెసిడెంట్ శేఖర్, ప్రెసిడెంట్ విజయ సాయి, తెలంగాణ బిల్డర్స్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డి ఫాల్టర్లకు ఈ సీజన్లో ధాన్యం కేటాయించము

### క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 16, నవ భూమి ప్రతినిధి:** డి ఫాల్టర్లకు ఎట్టి పరిస్థితుల్లో ఈ సీజన్లో ధాన్యం కేటాయించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ధాన్యం కొనుగోలుపై ఏర్పాటైన సబ్ కమిటీ రెండవ సమావేశంలో వారు స్పష్టం చేశారు. డిఫాల్టర్లు బియ్యాన్ని మొత్తం త్వరితగతన ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. డి ఫాల్టర్ల విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని నిర్ణయించినట్టు తెలిపారు. సన్న బియ్యం 100 కేజీలు బిల్లింగ్ చేస్తే 58 కిలోల బియ్యం వస్తుందని, 100 కేజీల దొడ్డు ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 67 కేజీల బియ్యం వస్తుందని , ట్రాన్స్పోర్ట్ కస్టడీ, మిల్లింగ్ చార్జీల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించిందని మిల్లర్లు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబులు ఆన్లైన్లో సమావేశములో పాల్గొన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, రఘునందన్ రావు, కమిషనర్ %ఞూ% చౌహన్, జిఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శివమ్మ పాపిరెడ్డి హిల్స్ (25) ఉమ్మడి బస్తిల డెవలప్మెంట్ ఫెడరేషన్ సొసైటీ

### నూతన కార్యవర్గం ఎన్నికైన కమిటి ప్రకటన









**ఖైరతాబాద్-నవభూమి:** శివమ్మ పాపిరెడ్డి హిల్స్ (25) ఉమ్మడి బస్తిల డెవలప్మెంట్ ఫెడరేషన్ సొసైటీ డెవలప్మెంట్ ఫెడరేషన్ సొసైటీ రెజి. నం. 448హైదరాబాద్ రహమత్ నగర్ డివిజన్, యూసుఫ్గుడ్స్, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ ఓ హెచ్ ఎమ్ 8-3-160/60/1207, మేనేజర్, ఎస్ పి ఆర్ హిట్స్, రహమత్నగర్, యూసుఫ్గూడ, హైదరాబాద్, తెలంగాణ లో నూతన కార్యవర్గం ఏర్పాటు చెయ్యటం జరిగింది ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు లకు నియామక పత్రాలు అందజేసి శాలువాతో ఘనంగాసన్మానించారు.

శివమ్మ పాపిరెడ్డి హిల్స్ ఉమ్మడి బస్తీల డెవలఫేమెంట్ ఫెడరేషన్ సోసైటీ ని మా గురు దేవుడు పేదల పాలిటి ఆత్మ బందువు అయిన జనార్ధన్ రెడ్డి మాజి మంత్రి వర్యులు సిఎల్పీ నాయకులు, ఎం ఎల్ ఎ, గారి ప్రోత్సహముతో 1994 సంవత్సరంలో 448నెంబరుతో రిజిస్టరు నమోదైన ఈ సంఘం ను పునః జీనము పోసుకున్న మేము ముక్త కంఠంతో సుదీర్ఘముగా సమాలోచన చేసి. ఒక్కటికి రెండు మార్లు చర్చించి పరస్పర సహకారమునకు గాను, ఐక్యత ఆ అబివృద్ధి చేసుకోనుటకుగాను, ఒకరి మీద ఒకరుప్రేమబావములు కల్లించుటకు గాను సెంట్రల్ కమిటి అనబడే ఉమ్మడ్రి బసిల అభివృద్ధి కమిటిని పునర్ధించటం జరిగింది, ఈ ఫెడరేషన్ సోసైటికి అభ్యర్థినిగా, మహత్మనగర్ వవస్థకు -క ఆధ్యక్షులు జంగిటి పుల్లని జ్ఞానేశ్వర్ ను అద్యక్షునిగా ఎకాభిప్రాయము తో, ఏకగ్రీవంగా. ఎన్నుకోవడమైనది. జ్ఞానేశ్వర్ కార్యవర్గము ఏర్పాటు చేసుకోని. ఈ కమిటికి సలహదార్లులకు, ఉపాద్యక్షులను, వర్కింగ్ ప్రెసిడెంట్ ను, ఆడిషనల్ వర్కింగ్ ప్రసిడెంట్స్ ను, ఉప కార్య దర్శులను, 'అదుపు కార్య దర్శులను, అర్గనైజర్లను కోశాధికారిని, నియమించుకోని ప్రకటించారు ఈ సమావేశం ఏర్పాటు చెయ్యటం జరిగింది ఈ కార్యనిర్వహక ఫెడరేషన్ సొసైటి, హిల్స్25 బస్తీలతో ఎర్పడింది, ఈ ప్రాంత ప్రజలు సూచించే కార్యక్రమములతో పాటుపలుఅభివృద్ధికార్యక్రమములు మా స్థానిక నాయకుడైన కార్పోరెటరు.సి ఎన్ రెడ్డి అండదండలతో సహకారము, మా ముందు ఆన్న సమస్యలను పరిష్కరించుకుంటాము. ముఖ్యంగా మంచిసిటి సమస్య మీద సుదీర్ఘ పోరాటం చెయ్యబోతున్నము అని అంతెయ్య ఎత్తరి అన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంలో చేర్చాలని జరుగుతున్న నిత్యపులమల 62 వ నిత్యంశంలో పాల్గొన్నా హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16:(నవభూమి ప్రతినిధి)** భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంలో చేర్చాలని జరుగుతున్ననిత్యపులమల నిత్యంశం 62 వ రోజు చేరుకున్నా సందర్భంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారంలోని దళిత భవనంలో డా,బీఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రాం గార్లవిగ్రహాలకుపులమలవేసిననియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో అల్ ఇండియా దళితా సేన అధ్యక్షులు అవిజె జేమ్స్, కార్య నిర్వాహకుడు ఎమ్ అంజన్న, కోశాది కారి టీ. యద్దన్నా, భాస్కర్, చైర్మన్. గట్టు అశోక్, హరికిరణ్ పటేల్, నర్సింహా రెడ్డి, కరణ్, శరగడం నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

### ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు

# వెంటనే విడుదల చేయాలి- కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 16, నవ భూమి ప్రతినిధి:** 650 కోట్లు చెల్లిస్తే ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజ్ లపై ఆధారపడిన దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుందిప్రభుత్వంపైన ప్రధాన ప్రతిపక్షంగా ఫీజుల విడుదలకు కోట్లాడతామని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజేస్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ కు కేటీఆర్ భరోసాలిఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజెస్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ కోరింది. తెలంగాణ భవన్ లో బుధవారం తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజేస్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ కేటీఆర్ ను కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేసింది. ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజ్ లకు ప్రభుత్వం తక్షణమే రూ. 650 కోట్ల రూపాయలు చెల్లిస్తే తమ సమస్య చాలా వరకు తీరుతుందని వారు కేటీఆర్ దృష్టికి తమ సమస్యను తీసుకొచ్చారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించటం కారణంగా కాలేజ్ భవనాల అద్దె, స్టాఫ్ కు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం రూ. 650 కోట్లు చెల్లిస్తే ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజ్ లపై ఆధారపడిన దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వారు కేటీఆర్ కు చెప్పారు. వెంటనే బకాయిలు చెల్లించేలా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కేటీఆర్ కు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కేటీఆర్ కచ్చితంగా ప్రభుత్వం మెడలు వంచైనా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించేలా ఒత్తిడి తెస్తామని వారికి హామీ ఇచ్చారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియాలో సమావేశంలోనూ కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. గత ప్రభుత్వాల బకాయిలంటూ దిక్కుమాలిన మాటలు చెప్పకుండా వెంటనే బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడకముందు అంతకముందున్న ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తాము చెల్లించామని కేటీఆర్ గుర్తు చేశారు. తప్పకుండా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజ్ లకు ఫీజు బకాయిలు చెల్లించే విషయంలో ప్రభుత్వాని నిలదీస్తామని తనకు కలిసిన కాలేజీ యాజమాన్యాలకు హామీ ఇచ్చారు. కేటీఆర్ ను కలిసిన వారిలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రటరీ యాద రామకృష్ణ సహా అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## హ్యాండ్లూమ్స్ - హస్తకళల కోసం గ్రామీణ పండుగ (ఎగ్జిబిషన్ కమ్ సేల్) కమ్మ సంఘం హాల్లో ప్రారంభం








**ఖైరతాబాద్, అక్టోబరు 16 (నవభూమి ప్రతినిధి):** గ్రామీణ్అభివృద్ధిని జరుపుకుంటున్నారుహ్యాండ్లూమ్స్ %�德% హస్తకళల కోసం గ్రామీణ పండుగ (ఎగ్జిబిషన్ కమ్ సేల్) కమ్మ సంఘం హాల్లో అమీర్పేట్ నందు ఘనంగా ప్రారంభం16 నుండి 22 అక్టోబర్ వరకు ఎ 10:30 ఎం ఎం మరియు 08:30 పిమ్ వరకూజరుగుతుంది అని నాబార్డ్ అధికారులు తెలిపారు గ్రామాలు పెరిగితే ෆෆ దేశం అభివృద్ధి పెరుగుతుందని అని అన్నారు.గ్రామీణ భారతదేశాన్ని ෆෆ ముందుకు తీసుకెళ్లడం వీరి ముఖ్య ఉదేశం. శ్రీమతి శైలజా రామయ్యర్, %ఋూూ%, చేనేత, జౌళి మరియు ఎ ఈ పి.ల కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం. - ముఖ్య అతిథి బి ఉదయ్ భాస్కర్,, సి జి ఎం నాబార్డ్ తెలంగాణజగదీష్,డి జి ఎం భారతీయ రిజర్వ్ బ్యాంక్ వై.శోభ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్పర్సన్ శరత్ ముత్యాల, సాంకేతిక నిపుణుడు, ఎన్ ఐ ఎం ఎస్ ఎమ్ ఈ తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సాబూరి కెమికల్స్‌లో ఇద్దరు కార్మికులు మృతి

- కెమికల్ సంపులో పడి ఇద్దరు మృతి
- జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఇద్దరు కవలలు మృతితో విషాదం







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పారిశ్రామిక వాడలో సాలూరి కెమికల్ కంపెనీలో సంపులో పడి, ఇద్దరు కార్మికులు మృతిచెందారు. ఇద్దరు కవలైనా రామ్,లక్ష్మణ్ లు ప్రొబికేషన్ చేయడానికి రాగా, ప్రమాదవశాత్తు ఇద్దరు మృతి చెందడంతో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో విషాదం నెలకొంది.సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటనా జరిగిన కంపేని చేరుకోనుంది ప్రమాదానికి కారణం ను యాజమాన్యం ను, కార్మికుల ను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం గాంధీ మార్చి కి తరలించారు.ఈ కేసును జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కొలనుతో కదిలిన మున్సిపల్ సిబ్బంది







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని శంకర్ నగర్ లో 10 వార్డ్ లో గత 10సం వర్షాకాలంలో డ్రైనేజీ వాటర్ పొంగి అపార్ట్మెంట్స్ లోనికి చేరుతున్నాయి. మురుగు వల్ల అపార్ట్ మెంట్ వాసులు తీవ్ర అనారోగ్యాలు గురవుతున్నారు కాలనీ వాసులు ఎంతో మంది అధికారులకు సంప్రదించిన వారు ఎటు వంటి స్పందన ఇవ్వకపోవడంతో గత వారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి దుండిగల్ మున్సిపాలిటీ కమీషనర్ గారితో చర్చించి ఏఈ బి. సురేందర్ నాయక్ ,డి . ఈ వర్కింగ్ ఇన్స్పెక్టర్ నవీన్ గౌడ్ గార్లతో మాట్లాడి పెద్ద డ్రైనేజీ లైన్ వేయించి వారి సమస్యను పరిష్కరించారు కాలనీ వాసులు హన్మంతన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మట్టి కుప్పలు,భవనం కూల్చివేత వ్యర్థాలపై స్పెషల్ డ్రెస్‌పై సిబ్బందికి అవగాహన







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:(నవభూమి ప్రతినిధి)** సర్కిల్-25 గాజుల రామారం సర్కిల్-26 పరిధిలోని (8) వార్డులో కమీషనర్, జిహెచ్ఎంసి అధేశాల ప్రకారం తేదీ 23.10.2024 నుండి 29.10.2024 వరకు వార్డులో ఉన్నా మట్టి కుప్పలు భవనం కూల్చివేత వ్యర్థాలు క్లియర్ చేయడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది.

స్పెషల్ డ్రైవ్ లో బాగంగా ఈ రోజు కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీస్ లో . రఘు ప్రసాద్, అడిషనల్ . కమిషనర్ శానిటేషన్ ఈ డ్రైవ్ విధి విధానాలను వివరించడం జరిగింది. ఈ సమావేశంలో . వేణుగోపాల్, జాయింట్ కమీషనర్, శానిటేషన్ నర్సింహ, డిప్యూటీ కమిషనర్, కుత్బుల్లాపూర్ సర్కిల్-25, . . మల్లా రెడ్డి, డిప్యూటీ కమిషనర్, గాజులరామారం సర్కిల్-26, . కవిత, ఎఎంహెఓ సర్కిల్-25, మరియు శ్రీమతి. మమత, ఎఎంహెచ్ ఓ, సర్కిల్-26, రామ్ కి సిబ్బంది అందరూ పారిశుధ్య సిబ్బంది ఎస్ఎఫ్ఐలు పాల్గొన్నారు..

# నాబార్డ్ గ్రామీణ క్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం









**ఖైరతాబాద్ అక్టోబరు 16 నవ భూమి ప్రతినిధి:** నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) గత పదేళ్లుగా 'డెక్కన్ హాట్' బ్రాండ్తో ఎగ్జిబిషన్-కమ్-సేల్ను నిర్వహిస్తోంది, దేశవ్యాప్తంగా శిక్షణ పొందిన గ్రామీణ కళాకారులకు మార్కెటింగ్ అవకాశాలను అందించడం. మరియు నాబార్డ్.యొక్క వివిధ గ్రాంట్-ఆధారిత కార్యక్రమాలు మరియు పథకాల ద్వారా మద్దతు ఉంది.ఈ సంవత్సరం ఎగ్జిబిషన్-కమ్-సేల్, 'గ్రామీన్... సెలబ్రేటింగ్ డెవలప్మెంట్' పేరుతో తెలంగాణ ప్రభుత్వం చేనేత, జౌళి %డ%. ఎ ఈ పి ఎస్,. ఐ పి ఎస్, శ్రీమతి శైలజా రామయ్యర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకలకు హాజరైన ప్రముఖుల్లో ప్రముఖులు...నాబార్డ్లోని శ్రీ బి ఉదయ్ భాస్కర్ సిజిఎం తన స్వాగత ప్రసంగంలో ఈ ఎగ్జిబిషన్-కమ్-సేల్ యొక్క లక్ష్యం మరియు ప్రయోజనాన్ని వివరించారు. గ్రామీణ కళాకారులు మరియు చేనేత కార్మికులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, వారి ఉత్పత్తులను వైవిధ్యపరచడానికి మరియు గ్రామీణ కళలు మరియు చేతిపనులను ఎంటర్ప్రైజ్ స్థాయికి తీసుకురావడానికి వారి సామర్థ్యాన్ని పెంపొందించడంలో నాబార్డ్ గత నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నం అని ఆయన అన్నారు. ఇది గ్రామీణ యువతకు ప్రసిద్ధి చెందిన వివిధ కార్యకలాపాలలో శిక్షణ కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తోంది. తెలంగాణలో నాబార్డ్ డెక్కన్ హాట్ బ్రాండ్ పేరుతో ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తోందని ఆయన తెలియజేశారు. అయితే, ఈ సంవత్సరం నుండి, నాబార్డ్ ఏకరూపతను కొనసాగించడానికి దేశవ్యాప్తంగా 'గ్రామీన్... సెలబ్రేటింగ్ డెవలప్మెంట్'గా మార్చింది. హైదరాబాద్ నగరంలోనే సౌఖ్యంగా దేశంలోని వివిధ గ్రామీణ కళాఖండాలు, చేనేత వస్త్రాలు, ఇతర ఉత్పత్తులను ఒకే గొడుకు కింద తెలుసుకుని కొనుగోలు చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, తమ స్నేహితులు, బంధువులకు ప్రచారం కల్పించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ని-ఎంఎస్ఎంఈకి చెందిన శ్రీ శరత్ ముత్యాల మాట్లాడుతూ, తమ సంస్థ నాబార్డ్ భాగస్వామ్యంతో చేతివృత్తులందరి డిజిటల్ ఉనికిని ప్రోత్సహిస్తోందని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న మరియు కొత్త కస్టమర్ల అంచనాలకు అనుగుణంగా తమ ఉత్పత్తులను విస్తరించేందుకు మరియు వారి ఉత్పత్తులను విస్తరించేందుకుడిజిటల్మీడియానుఉపయోగించుకోవాలని ఆయన వారిని ప్రోత్సహించారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్పర్సన్ శ్రీమతి.సోహా, గ్రామీణ కళాకారులకు మార్కెటింగ్ అవకాశాలను అందించడానికి మరియు 21 రాష్ట్రాలలోని చేతివృత్తుల కళాకారులను ఒకే తాటిపైకి తీసుకురావడం ద్వారా వారి ఉనికిని విస్తృతం చేయడానికి నాబార్డ్ చేస్తున్న కృషిని అభినందించారు. మతం. టిశ్రీ జగదీష్, డి జి ఎం ఆర్ బీఐ ,ఉత్పత్తులను తయారు చేయడంలో నైపుణ్యం ఉన్నప్పటికీ, ఉత్పత్తులను నిల్వ చేయడం మరియు మార్కెటింగ్ చేయడంలో చేతివృత్తుల వారి వివిధ ఇబ్బందులను తన వ్యక్తిగత అనుభవాలను మరియుఆవిష్కరణలను పంచుకున్నారు. హస్తకళాకారులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను అధిగమించడానికి నాబార్డ్ ఒ ఎఫ్ పి ఓ లను రూపొందించడం పట్ల ఆయన ప్రశంసించారు.

ఎశ్రీమతి శైలజా రామయ్యర్, ఐ ఎ ఎస్, తెలంగాణ ప్రభుత్వం చేనేత, జౌళి మరియు %ూజ్రూా%. ఎ ఈ పి ఏస్ కమిషనర్, పదకొండవ సంవత్సరం నిరంతరంగా ఈ వేదికను అందించినందుకు నాబార్డ్నుఅభినందించారు. నాబార్డ్ కస్టమర్ యొక్క అవసరాలను గుర్తించి, చేతివృత్తుల వారి ఉత్పత్తులను వైవిధ్యభరితంగా ప్రోత్సహించడానికిమరియుమరింతమెరుగుపరచడానికి వెనుకకు పని చేయడం ద్వారా గొప్ప పని చేస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ మార్కెట్లో అత్యుత్తమ నైపుణ్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిలో కొన్ని అద్భుతమైన ముక్కలను ఉత్పత్తి చేస్తున్నామని ఆమె అన్నారు. కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు తమ నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఆమె హస్తకళాకారులకు సూచించారు. తమ ఉత్పత్తిని పెంచుకోవడంలో ఉచితస్టాల్నుఉపయోగించుకోవాలని ఆమె పాల్గొనేవారిని ప్రోత్సహించింది. రాష్ట్ర హస్తకళల నాణ్యతను కొనసాగించడం ద్వారా మరియు ప్రచార మద్దతు ద్వారా వాటిని సంరక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇస్తుందని ఆమె హామీ ఇచ్చారు.

సమానందాదాపు ఇరవై రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు మరియు దేశం నలుమూలల నుండి ఉత్పత్తులు మరియు కళాఖండాలను కొనుగోలు చేయడానికి ఎగ్జిబిషన్ వన్-స్టాప్-షాప్.నాబార్డ్ జనరల్ మేనేజర్ శ్రీ ఆర్.గణపతి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.సంప్రదింపు సమాచారం:

## బాలిక కిడ్నాప్, హత్యకేసులో: నిందితుడు తిరుపతి అరెస్టు: రిమాండ్,





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 16:** ఈ, నెల 12 వ తేదీ దసరా రోజు మిస్సింగ్ అయన బాలిక కిడ్నాప్, హత్య కేసు ను చేధించిన వివరాలను వెల్లడించిన మేడ్చల్ ఏ.సి.పి.శ్రీనివాస్ రెడ్డి, సమావేశం లో వివరాలను వెల్లండించారు.బాలిక అదృశ్యమైనట్టు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యా దుతో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలించారు. నిందితుడు తిరుపతి చిన్నారిని ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. అప్పట్నుంచి అజ్ఞాతంలో ఉన్న నిందితుడిని నిన్నతెల్లవారుజామున అదుపులోకి తీసుకుని విచారించారు. చిన్నారిని హత్య చేసినట్టు నిందితుడు అంగీకరించడంతో, మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.తల్లి పై కన్నేశాడు...కూతుర్ని కత్తి తో పొడిచి హత్య చేసి గోనె సంచిలో మూట కట్టి విసిరేశాడు.ఆదిలా బాద్ జిల్లా బేల మండలం పాటగూడ గ్రామానికి చెందిన మిశ్రమ్ ప్రభాకర్ (40) ఏడు నెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. కూలి పనులు చేసుకునే అతను, పాటగూడ గ్రామానికే చెందిన ఇద్దరు కుమార్తెలు ఉన్న మహిళతో కలిసి సూరారం జీవన్ జ్యోతినగర్లో నివాసం ఉంటున్నాడు. ప్రభాకర్ కు తన ప్రాంతానికే చెందిన, జీవన్ జ్యోతినగర్ సమీపంలో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకునే తిరుపతితో పరిచయముంది. ప్రభాకర్ ఇంట్లో తరచూ ఇద్దరూ మద్యం తాగేవారు. ఆ క్రమంలో మహిళపై కన్నేసిన తిరుపతి, ప్రభాకర్ తోపాటు ఇద్దరు పిల్లల అడ్డు తొలగించుకుంటే ఆమెను సొంతం చేసుకోవచ్చని పథకం వేసి ఈ నెల 12న ఉదయం ఆమె పెద్ద కుమార్తెను ద్విచక్ర వాహనంలో తన ఇంటికి తీసు కెళ్లారు. మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి తీసుకొచ్చి వది లేశాడు. సాయంత్రం 5 గంటల సమయంలో ప్రభాకర్ ఇంటి వద్ద ఎవరూ లేని సమయం చూసి బాలికను మళ్లీ తీసుకెళ్లాడు. పొద్దుపోయే వరకూ ద్విచక్రవాహ నంపై తిప్పుతూ చీకటిపడ్డాక మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి బాసరగడి గ్రామం దగ్గర కత్తితో పొడిచి చంపేశాడు. బాలిక మరణించినట్లు నిర్ధారించుకున్నాక గోనె సంచిలో మూటకట్టి.. అక్కడికి సమీపంలోని అటవీ ప్రాంతంలో విసిరేశాడు.నిందితుడు తిరుపతి పై కిడ్నాప్ హత్య కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించామని మేడ్చల్ ఏ.సి.పి తెలిపారు.

# తాగుబోతులకు అడ్డగా మారుతున్న మల్కాజిగిరి ప్రభుత్వ బాలికల పాఠశాల

- పట్టించుకోని పోలీసులు
- పాఠశాల పరిసరాలను సందర్శించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :**మల్కాజిగిరి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల రాత్రిపూట తాగుబోతు లకు అడ్డాగా మారుతోంది పోలీసుల నిఘా, గస్తీ లేకపోవడంతో పాఠశాల వెనకాల తాగుబోతులు యాదేచ్ఛగా మద్యం సేవిస్తున్నారు, మరికొందరు పాఠశాల ఆవరణ లోనికి ప్రవేశించి కొందరు గంజాయి సైతం సేవిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని స్థానిక ప్రజలు పాఠశాల అధ్యాపక బృందం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే బుధవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ పాఠశాల పరిసరాలను సందర్శించారు. తాగి పడేసిన బీరు బాటిల్స్ ,మద్యం సీసాలుస్కూల్ పరిసరాల్లో దర్శనమిచ్చాయి. తాగిన మైకంలో పోకిరీలు రాత్రి వేళల్లో నానా బీభత్సం సృష్టిస్తున్న నివారించేందుకు స్థానికులు సైతం రావడానికి జంకుతున్నారు అసలే గంజాయి సేవించిన ముఠాలు ఉన్నాయన్న సంగతి తెలుసుకున్న స్థానికులు వారి వంక చూడక పోవడమే మంచిదని భావించి ఎంత గందరగోళం చేసినా చూసి చూడనట్లుగా ఉంటున్నామని స్థానికులు వాపోతున్నారు. గంజాయి రాయుళ్లు, మద్యం సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. స్కూలు పరిసరాలు పచ్చదనంతో నిండుకునే విధంగా సిసి రోడ్లు ఏర్పాటు చేసి, గోడలకు చక్కటి బొమ్మలను ఏర్పాటు చేయించేందుకు ఏడు లక్షల రూపాయలతో పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ శ్రవణ్ పాఠశాల అధ్యాపక బృందానికి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఈ.ఈ లక్ష్మణ్, ఏ.ఈ నవీన్, రమేష్,జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్టోసా బ్రోంబల్ (ఇటలీ) విండోస్తో సహకరించండి





**ఖైరతాబాద్,అక్టోబరు 16 (నవభూమి ప్రతినిధి):**ఆల్టోసా బ్రోంబల్ (ఇటలీ) విండోస్తో సహకరించండి ఈరోజు బంజారాహిల్స్ నందు గొప్ప ప్రారంభం ఘనంగా జరిగింది ఇక్కడ అన్ని విదేశీ ఫర్నీచర్ కి సంభందించి న ఐటమ్స్ దొరికుతాయి అని పవన్ సురేష్ ఓన్ ఆఫ్ పట్నర్ తెలియజేశారు. ప్రజలు రిచ్ మరియు మిడిల్ క్లాస్ పీపుల్స్ అందుబాటు ధరలలో అన్ని ఐటమ్స్ దొరుకుతాయని తెలియజేశారు బంజారా హిల్స్ రోడ్ నెంబర్12 నందు సంప్రదించగలరు చెప్పారు







# మల్కాజిగిరి జిల్లాలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**మల్కాజిగిరి జిల్లాలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు 3: 17-10-2024 తెలంగాణ సాంఘిక సంక్షేను లలిత కళల పాఠశాల, ఏదులాబాద్, ఘట్ కేసర్ మండలము యందు నిర్వహించబడును. కావున మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని ఉదయరి 9.30 గం॥ల పైన తెల్పిన టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో రిపోర్ట్ చేసి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనవలసినదిగా ఆదేశించడమైనదని జిల్లా విద్యాశాఖాధికారిమేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా వారు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయన నివాసంలో వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొంపల్లిలో సివిల్ న్యాయవాది బుర్ర చ క్రపాణి కార్యాలయం ప్రారంభం





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ (నవభూమి ప్రతినిధి)** కొంపల్లిలో సివిల్ న్యాయవాది చక్రపాణి న్యాయ సంస్థ ప్రారంభం నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,న్యాయవాదులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్మీ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీక

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- అల్లాపూర్ డివిజన్‌లో ఆర్కే సొసైటీ దర్గాలో గ్యార్మీ ఉత్సవాలు



**కూకట్ పల్లి, అక్టోబర్ 16, (నవభూమి ప్రతినిధి) :**గ్యార్మీ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం అల్లాపూర్ డివిజన్ లో ఆర్కే సొసైటీ నందు దర్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన గ్యార్మీ ఉత్సవాలకు కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి లు హాజరై ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు గ్యార్మీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ మొహీనుద్దీన్జ, జమీర్ భాయ్, కరీం, అబ్దుల్లా, మస్తాన్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్, ఖలీల్, మొయిజ్, షబ్బీర్, యూసుఫ్, టెంట్ హౌస్ గౌస్, నజీర్, జాంగిర్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుంకన్న, ముస్లిం యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

# బండి రమేష్ ను కలిసిన బాలానగర్ సిఐ నర్సింహ రాజు



**కూకట్ పల్లి, అక్టోబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరసింహ రాజు బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ని బాలానగర్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కొప్పిశెట్టి రఘు, లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అజాచ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం ఔన్నత్యం కాపాడడంలో బిజేపి ముఖ్యపాత్ర







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:( నవభూమి ప్రతినిధి)** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఎంఎల్ఆర్ఐటిఎం దుండిగల్ కళాశాల సెమినార్ హల్ లో బిజేవై ఎం ఆధ్వర్యంలో నూతన యువ ఓటర్లచే నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు సిద్ధార్థ్ శుక్ల బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి దయాకర్ లతో కలిసి పాల్గొని డిజిటల్ సభ్యత్వం తీసుకున్న యువ ఓటర్లను ఉద్దేశించి భారతీయ జనతా పార్టీలో ఎందుకు సభ్యత్వం తీసుకోవాలో, భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడడంలో భారతీయ జనతా పార్టీ పాత్ర ఏమిటో అనే అంశాలపైన 2014 వ సంవత్సరంలో భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి నేటి వరకు దేశ హితం కోసం చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై, యువత సాధికారత కోసం మోడీ కృషి చేస్తున్న విధానంపై మాట్లాడడం జరిగింది.

# బీఆర్ఎస్వీ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్**

**బొంగ్లూరు నుండి భారీ ర్యాలీగా సమావేశానికి తరలివెళ్దాం**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 16 (నవభూమి ప్రతినిధి):**నగరంలోని తెలంగాణ భవన్ లో నేడు జరిగే బీఆర్ఎస్ విద్యార్థి విభాగం విస్తృత స్థాయి సమావేశానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానికంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ భవన్ లో నేడు జరిగే ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరవుతారని చెప్పారు. విద్యార్థుల సమస్యలపై ఆయన ప్రసంగిస్తారని అదేవిధంగా విద్యార్థి విభాగం నాయకులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచన మేరకు ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు మండల, మున్సిపాలిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. గురువారం ఉదయం 9 గంటల లోపు బోంగ్లూరు గేట్ చేరుకోవాలని అక్కడ నుండి ర్యాలీగా అందరం కలిసి బయలుదేరుదామని పిలుపునిచ్చారు.

# రాబోయే రెండు రోజుల్లో హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలు..!



**హైదరాబాద్‌ అక్టోబర్ 16 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గత రెండు, మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. రాబోయే రెండు రోజుల్లో కూడా హైదరాబాద్ నగర వ్యాప్తంగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది. చార్మినార్, బండ్లగూడ, రామచంద్రాపురం, శేరిలింగంపల్లి వంటి ప్రాంతాలు మినహా నగరంలోని చాలా ప్రాంతాల్లో గురువారం తేలికపాటి వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేశారు. శుక్రవారం కూడా అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం నగరంలోని మియాపూర్, గాజులరామారం, జీడిమెట్ల, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులు వీచాయి. ఇక పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కూడా గురువారం తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని, జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# గీత కార్మికుల భద్రతకు రక్షణ కవచం

## సేఫ్టీ కిట్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### గీత కార్మికులకు రక్షక కవచం కిట్ల పంపిణీ







**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 16 (నవభూమి ప్రతినిధి):** గీత కార్మికులను ప్రమాదాల నుంచి రక్షించుకోవడానికి కాటమయ్య రక్షక కవచం కిట్ ఉపయోగ పడుతుందని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. ఈ కిట్ కార్మికులకు ప్రాథమిక రక్షణను అందిస్తూ, ప్రమాదాల కారణంగా గాయపడకుండా ఉండేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరుగుతోందని, దానిని వివరించేందుకు పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, నాయకులు లక్ష్మీపతి గౌడ్, శేఖర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బింగి దేవదాస్, నాయకులు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ధనరాజ్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

# ఫాంహౌస్‌లో వృద్ధ దంపతుల దారుణ హత్య



**హైదరాబాద్-నవభూమి:** రంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. వృద్ధ దంపతులను గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ గ్రామ వ్యవసాయ క్షేత్రంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఊశయ్య(56),శాంతమ్మ(50) దంపతులు కొంతకాలంగా పని చేస్తున్నారు. కాగా, బుధవారం గుర్తు తెలియని దుండగుల చేతిలో వీరు హత్యకు గురయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షల కారణంగానే హత్య జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# సాంకేతిక విద్యాసంస్థలు దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు వ్యూహాలను అధ్యయనం చేయాలి

- అనంతపురం జేఎన్టీయూ హెచ్ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. లాల్ కిషోర్
- వికసిత్ భారత్-2047 - సాంకేతిక విద్యా సంస్థల పాత్ర' పై ఒక్కరోజు జాతీయ సెమినార్
- డిజిటల్ నైపుణ్యాలను బోధించడం ద్వారా ప్రతి ఒక్కరినీ సాంకేతికంగా సమర్థులను చేయాలి
- విద్యార్థులకు అత్యాధునిక నైపుణ్యాలను అందించాలి





**కూకట్‌పల్లి, అక్టోబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** సాంకేతిక విద్యాసంస్థలు దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు వ్యూహాలను అధ్యయనం చేయాలని జెఎన్‌టియు హెచ్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆఫ్ ఇసిఇ, అనంతపురం జేఎన్టీయూ హెచ్ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.లాల్ కిషోర్ అన్నారు. 'వికసిత్ భారత్-2047 - సాంకేతిక విద్యా సంస్థల పాత్ర' పై ఒక్కరోజు జాతీయ సెమినార్ ను బుధవారం కూకట్ పల్లి జె ఎన్ టి యు హెచ్ సెమినార్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రీసెర్చ్, డెవలప్‌మెంట్ సెల్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ హైదరాబాద్, భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ ల సహకారంతో నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కె. లాల్ కిషోర్‌పాటు నానో సైన్స్, టెక్నాలజీ ప్రొఫెసర్, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్, యూజీసీ మాజీ సభ్యుడు, ప్రొఫెసర్ శివరాజ్ సింగ్, ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ (రిటైర్డ్.), మాజీ రిజిస్ట్రార్, పాలమూరు విశ్వవిద్యాలయం, మాజీ సభ్యుడు ప్రొఫెసర్ శివరాజ్, యువ ఆయమ్ ప్రముఖ్ బీఎస్‌ఎం వివిభ డాక్టర్ పూర్ణచందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం, పరిశోధనలను ముందుకు తీసుకువెళ్లేందుకు సహకరించడం, స్టార్టప్ కల్చర్‌కు మద్దతు ఇవ్వడం వంటివి చేయాలన్నారు. అదేవిధంగా నైపుణ్యాభివృద్ధి తో పాటు పరిశ్రమలతో భాగస్వామ్యం కల్పించి, విద్యార్థులకు అత్యాధునిక నైపుణ్యాలను అందించాలన్నారు. పరిశ్రమలతో కలిసిన ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు నిర్వహించడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి ఉపకారవేతనం, హ్యాండ్స్-ఆన్ శిక్షణ ఇవ్వడం వంటివి చేపట్టాలన్నారు. సమాజ పరమైన బాధ్యత కలిగి ఉండి, కృషి చేయాలన్నారు. గ్రామీణ అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, సుస్థిరమైన అభివృద్ధికి పునరుత్పాదక శక్తి, పర్యావరణ హిత వంటి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. డిజిటల్ భారత నిర్మాణంలో భాగస్వామ్యం అవుతూ..డిజిటల్ నైపుణ్యాలను బోధించడం ద్వారా ప్రతి ఒక్కరినీ సాంకేతికంగా సమర్థులను చేయాలన్నారు. మౌలిక వసతులను మెరుగుపరిచి సమర్థమైన ఇ-గవర్నెన్స్ కు మద్దతు ఇవ్వడం వంటివి చేపట్టాలన్నారు. జాతీయ లక్ష్యాల సాధన కోసం విద్యార్థులను తీర్పు దారులుగా చేయాలని పిలుపునిచ్చారు. సాంకేతిక విద్యా సంస్థలు 'ఆత్మ నిర్భర్ భారత్' లక్ష్యానికి మద్దతు ఇవ్వడం, గ్లోబల్ మార్కెట్లో భారతదేశాన్ని పోటీదారుగా నిలిపేందుకు సిద్ధంగా ఉండేలా తయారు చేయాలన్నారు. సంక్షిప్తంగా 2047 నాటికి వికసిత భారత్ సాధనలో సాంకేతిక విద్యాసంస్థలు విద్యార్థులను, సమాజాన్ని గమ్యానికి తీసుకువెళ్ళే అద్దం వలె పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ లక్ష్యం సాధించేందుకు కేవలం విద్యనే అందించడం కాకుండా, మార్గదర్శకత్వాన్ని కూడా బోధించాలన్నారు. అలాగే నైపుణ్యం కలిగిన నిపుణులను అభివృద్ధి చేయడంలో విద్యాసంస్థల పాత్రను విస్తరించడం అత్యంత కీలకమని గుర్తు చేశారు.సాంకేతిక విద్యాసంస్థలు పలువురు ముఖ్య వక్తలు ఈ కార్యక్రమంలో తమ సూచనల ద్వారా అందించారు. ఈ సమావేశానికి వివిధ విద్యా సంస్థలు నుండి పలువురు అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి కన్వీనర్ గా ప్రొఫెసర్ వి. కామాక్షి ప్రసాద్, కో కన్వీనర్ గా డా. ఉమ లు వ్యవహరించారు.

# సిపిఎస్‌యు అధికారులతో గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ భేటీ

**హైదరాబాద్-నవభూమి:** రాజ్ భవన్ లో బుధవారం నాడు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలంగాణలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల (సి. పి .ఎస్ .యు) అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ ప్రసంగిస్తూ సిపిఎస్ యు తమ పరిధిని విస్తరించి ప్రజలకు మెరుగైన పరిపూర్ణమైన సేవలు అందించాలని వ్యాఖ్యానించారు. సిపిఎస్ యు లను కేవలం ఆర్థిక సంస్థలు మాత్రమే కాకుండా వృద్ధిని నడిపించడం, ఉపాధిని సృష్టించడం, స్వావలంబన భారతదేశానికి దోహదపడడం ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడే ప్రాథమిక స్తంభాలుగా అభివర్ణించారు. "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే ప్రధాని నరేంద్ర మోడీ నినాదాన్ని ఈ సమావేశం సందర్భంగా గుర్తు చేశారు. సమ్మిళిత వృద్ధి సామాజిక అభివృద్ధిని పెంపొందించే కార్యక్రమాలకు నాయకత్వం వహించడానికి సి.పి.ఎస్ .యు లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.



సిపిఎస్‌యులు తమ సేవా స్ఫూర్తిని సమాజానికి విస్తరించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. వారి విజయానికి దోహదపడిన సంఘాలకు తిరిగి అందించాలని కోరారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్‌ఆర్) సహకారం అణగారిన వర్గాల జీవితాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని, సరసమైన భారతదేశాన్ని నిర్మించడంలో సహాయపడుతుందని గవర్నర్ నొక్కి చెప్పారు.





# యస్ఎల్‌బిసి పూర్తికి రూట్ మ్యాప్

శ్రీశైలం ఎడమ కాలువ ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను డిసెంబర్ 2026 నాటికి పూర్తిచేయాలని నీటి పారుదల పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం అధికారులను ఆదేశించారు.

బుధవారం జలసౌధలో నిర్వహించిన దేవరకొండ మరియు మిర్యాలగూడ అసెంబ్లీనియోజకవర్గాల్లోని నీటి పారుదల ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పనులలో వేగం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బి. లక్ష్మా రెడ్డి, నీటి పారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి రాహుల్ బోజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పటేల్, పునరావాస మరియు పునరావాస కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ప్రధాన ఇంజినీర్ (జనరల్) అనిల్ కుమార్, నల్గొండ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్, మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఎఫ్ ఓ రాజశేఖర్, అదనపు కలెక్టర్ నల్గొండ శ్రీనివాస్, డిప్యూటీ ఈఎన్‌సీ కె. శ్రీనివాస్, లిఫ్ట్ ఇరిగేషన్ సలహాదారు పెంటా రెడ్డి, ఇతర అధికారులు హాజరయ్యారు. పనులను చేపట్టిన ఏజెన్సీల ప్రతినిధులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

30 టీఎంసీ సామర్థ్యంతో, టన్నెల్ రోజుకు 4,000 క్యూసెక్కుల నీటిని అందించగల సామర్థ్యం కలిగి ఉంటుందన్నారు. ఇది పూర్తయిన తర్వాత, ప్రపంచంలోనే మధ్యవర్తిత్వ పర్యవేక్షణ లేకుండా నిర్మించిన అతిపెద్ద నీటి పారుదల టన్నెల్‌గా మారుతుంది. మొత్తం 44 కి.మీ టన్నెల్‌లో 9.559 కి.మీ టన్నెల్ బోరింగ్ ఇంకా పెండింగ్‌లో ఉంది. ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేయడానికి అవసరమైన కీలక భాగాలను దిగుమతి చేస్తామని జె పి అసోసియేట్స్ మరియు దాని యు ఎస్ భాగస్వాములు మంత్రికి తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి కోసం రూ. 4,637 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. టన్నెల్ గ్రావిటీ ద్వారా నడుస్తుందని, తద్వారా లిఫ్టింగ్ ఖర్చులు అవసరం ఉండదని, దీని వలన ప్రతి సంవత్సరం సుమారు రూ. 200 కోట్ల ఆదా చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఫ్లూరైడ్ ప్రభావిత నల్గొండ జిల్లాకు చాలా మేలు చేస్తుందని అన్నారు.

మంత్రి చెప్పారు ఎస్ ఎల్ బి సి హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనులు రూ. 440 కోట్ల వ్యయంతో పూర్తవుతుండగా, దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించగలదని. దిండీ ప్రాజెక్ట్ ద్వారా ఫ్లూరైడ్ ప్రభావిత మరియు కరువు ప్రభావిత నల్గొండ జిల్లాలోని 3.41 లక్షల ఎకరాలకు సాగు సౌకర్యాలను కల్పించవచ్చని తెలిపారు. అదనంగా, 200 గ్రామాలకు తాగునీటి సౌకర్యాలు కూడా అందిస్తాయని పేర్కొన్నారు. ఇదే విధంగా, నక్కెలగండ ప్రాజెక్ట్ కూడా వేగవంతంగా పూర్తవుతోందని తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు ఆదివాసీ మరియు వెనుకబడిన ప్రాంతాలకు మేలు చేస్తాయని చెప్పారు.

అంతేకాక, గత బీఆర్ఎస్ పరిపాలనలో నిర్మించిన చెక్ డ్యామ్‌లపై సరిగా జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల అవి దెబ్బతిన్నాయని, వాటి నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ ప్రాజెక్టులపై విచారణ జరపాలని ఆదేశించారు.

సమావేశంలో, బీఆర్ఎస్ పరిపాలనలో నిర్మించిన చెక్ డ్యామ్‌లు దెబ్బతిన్నాయని, నీటి లభ్యత మరియు సామర్థ్యంపై సరైన అంచనా వేయకుండా అవి నిర్మించడంలో విఫలమయ్యారని మంత్రి తెలిపారు. ఇది పెద్ద కుంభకోణమని పేర్కొంటూ, తగిన విచారణ జరపాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఒక ఉదాహరణను ఉటంకిస్తూ, చెక్ డ్యామ్‌ను విశాల ప్రవాహంలో నిర్మించాల్సిన ప్రాంతం నుండి మరింత సంకుచిత ప్రాంతానికి మార్చి, బిల్లు మాత్రం మొదటి అంచనాతో సమర్పించారని పేర్కొన్నారు. ఈ సమయంలో నిర్మించిన అన్ని చెక్ డ్యామ్‌లపై సమగ్ర విచారణ జరగాలని ఆయన పునరుద్ఘాటించారు. ఇతర చెక్ డ్యామ్‌లు నాణ్యతతో ఉండాలని, అవి ఉపయోగకరంగా ఉండాలని, అలాగే అవసరమైతేనే కొత్త పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

అదనంగా, మిర్యాలగూడ దేవరకొండలో భూసేకరణ సమస్యలు ప్రాజెక్టుల ఆలస్యానికి కారణమని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్లను ఈ సమస్యలను చురుకుగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి దృష్టికి ఈ ప్రాధాన్య ప్రాజెక్టులను తీసుకెళ్లి, ఇతర పద్ధతులు పూర్తి కాకుండానే భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రాజెక్టులు నిర్ణీత గడువుల్లో పూర్తి కావాలంటే అధికారులు అన్ని చర్యలను తీసుకోవాలని ఆయన ఆదేశించారు. స్వయంగా నల్గొండ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ముఖ్య ప్రాజెక్టులను ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. అలాగే, సమస్యలు తక్షణమే వయోజన స్థాయికి తీసుకెళ్లాలని ఆదేశించారు.

అదనంగా, నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువను మరమ్మతు చేసి దృఢం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

## కాంట్రాక్టు అధ్యాపకులకు 6వ వేతన సంఘ సిఫార్సులను వర్తింపజేయాలి

■ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డా.బి.రాజేష్ ఖన్నా

**కూకట్ పల్లి, అక్టోబర్ 16, (నవభూమి ప్రతినిధి)** : రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు కేంద్ర ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే 6వ వేతన సంఘ సిఫార్సులను వర్తింపజేయాలని అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డా. బి. రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. జేఎన్టీయూ హెచ్ లో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేపట్టిన రిలే దీక్షలు బుధవారానికి 7 వ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరసన కార్యక్రమంలో ఆయనతో పాటు ఫ్యాకల్టీ పావని లు పాల్గొని మాట్లాడుతూ..2018లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ ఎంఎస్ నంబర్ 11ను తెలంగాణ లో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలు ఆయా పాలకమండల్లో అనుమతి తీసుకుని అమలవుతుండగా ఒక్క జేఎన్టీయూ హెచ్ లో మాత్రం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గత 6, 5 సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో అమలు పర్చకుండా, వేల కొద్ది వినతిపత్రాలు అందజేస్తూ, వందలసార్లు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా పట్టించుకోకుండా, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత 6, 5 సంవత్సరాలుగా 224 మంది జీవితాలతో అధికారులు ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 19 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, కొత్త జీతాలను అందజేసేలా, జీవో లను ఎందుకు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనీ పాలమూరు, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ లాంటి చిన్న చిన్న యూనివర్సిటీలు సైతం ఈ జీవో 11 ని అమలుపర్చి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని, ఉన్నత విద్యా మండలి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తున్నాయని అన్నారు. పెద్ద యూనివర్సిటీ అని చెప్పుకుంటూ, అత్యధిక అఫిలియేటెడ్ కాలేజీలు ఉన్న సాంకేతిక విశ్వవిద్యాలయం గా మాకు గిన్నిస్ బుక్కు, వరల్డ్ రికార్డులు ఉన్నాయని గొప్పలకు పోతున్నారని హేళన చేశారు. గొప్పలకు పోయే అధికారులు తమ సొంత జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ కాలేజీల్లో పనిచేసే అధ్యాపకులకు జీవో 11ప్రకారం జీతాలు ఇవ్వకుండా ఉండటం విడ్డూరమన్నారు. అటు ప్రభుత్వాలను, ఉన్నత విద్యామండలి ఆదేశాలను ధిక్కరిస్తూ, ఎవ్వరిని లెక్కచేయకుండా వ్యవహరిస్తున్న తీరుపై అధ్యాపకులు ఆక్షేపించారు. ఈ జీవో 11 అమలుకు సంబంధించి అన్ని యూనివర్సిటీల్లో ఎలా అమలుపరిచారో అలాగే చేయమని, ప్రిన్సిపల్ సెక్రెటరీ హయ్యర్ ఎడ్యుకేషన్, జేఎన్టీయూ హెచ్ ఇంఛార్జ్ వైస్ ఛాన్సలర్ బుర్రా వెంకటేశం ఇటీవలి ఒక కమిటీని వేశారని గుర్తు చేశారు. కాని ఇంతవరకు సమస్య పరిష్కరించకుండా నిరాశ నిస్పృహలకు గురిచేస్తుందని విమర్శించారు. ఇకనైనా బుర్రా వెంకటేశం ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపి ఒక మంచి ముగింపు పలకాలని కోరారు. లేని పక్షంలో నవంబర్1వ తారీకున నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామన్నారు. గతంలోనే ఈ సమస్యపై ప్రిన్సిపాల్‌కి నోటీసులు అందజేసిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. నోటీసు ప్రకారమే ముందుకు వెళ్లి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికి కూడా కొంతమంది అధికారులు ఈ జీవో 11 అమలు కాకుండా అడ్డు పడుతున్నార న్నారు, కొంతమంది ఓ వర్గానికి డబ్బులిచ్చి, ప్రలోభాలకు గురిచేస్తుందని ఆరోపించారు. అటువంటి వారి చేత వినతి పత్రాలు ఇప్పిస్తున్నారని, వారి వక్రబుద్ధిని మార్చుకోవాలని కోరారు. కాంట్రాక్టు అధ్యాపకులు వారి మాయలో పడొద్దని కోరారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, కొత్తగా నియమితులైన ఉన్నత విద్యామండలి చైర్మన్, వైస్ చైర్మన్, సంబంధిత శాఖల అధికారులను వారం



రోజుల్లో స్వయంగా కలిసి ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆంధ్ర, తెలంగాణ అధ్యాపకులపై ఫిర్యాదు చేస్తామన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని, వాళ్లు సాగిస్తున్న అరాచకాల చిట్టాను బయట పెడతామని హెచ్చరించారు. అట్టి పోస్టుల్లో ఉన్న వారిని తొలగించి, అనుబంధ కళాశాలలకు బదిలీ అయ్యేందుకు చర్యలు చేపట్టేలా ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డా. శ్రీనివాస్ రెడ్డి, డా.బాలరాజు, డా.సంధ్య, మానస, నరేష్, డా.కరుణాకర్, డా.అశోక్, సంపత్, శరత్, డా.రంజిత్, డా.దేవేందర్, డా.రాజేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టీయూహెచ్‌లో బాస్కెట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్

**క్రైస్ట్ యూనివర్సిటీ బెంగళూరులో జరిగే సౌత్ జోన్ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనున్న విద్యార్థులు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 16, (నవభూమి ప్రతినిధి)** : జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ బాస్కెట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ ను యూనివర్సిటీలో నిర్వహించారు. జే ఎన్ టి యు యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్ బాల్ కోర్ట్ లో యూనివర్సిటీ సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్ ఆధ్వర్యంలో సెలక్షన్ ను నిర్వహించారు. ఈ ట్రాయల్స్ లో వివిధ కళాశాల నుండి సుమారు150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సెలక్షన్ ను ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డా.నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు క్రైస్ట్ యూనివర్సిటీ బెంగళూరు లో జరిగే సౌత్ జోన్ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని తెలిపారు. నవంబర్ 1వ తారీఖు నుండి నవంబర్ 5వ తారీకు వరకు జరిగే టోర్నమెంట్లో జేఎన్టీయూ జట్టు పాల్గొనమంది. ఈ సెలక్షన్ ను భాస్కట్ బాల్ కోచ్ అమృత్ రాజ్ పర్యవేక్షణలో నిర్వహిం చారు. వివిధ కళాశాల నుండి ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.



